# వనమాకే పట్టం..

- బిఆర్ఎస్ కొత్తగూడెం అభ్యర్థిగా అధినేత కేసీఆర్ ప్రకటన
- వనమా గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం
- పేదల పక్షపాతి సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి
- టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ
- అభివృద్ధికి అవకాశం ఇవ్వడం పట్ల హర్షం..



# పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి

- ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి
- మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్‌కు పిలుపు
- కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన
- కలెక్టరేట్ గేట్ ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు
- జిల్లా రెవెన్యూ అధికారి రవీంద్రనాథ్‌కు మెమొరాండం అందజేత
- భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులు





శామ్, ఆగష్టు21(కెరటం ప్రతినిధి)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ మరియు సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ఛలో కలెక్టరేట్ నిర్వహించారు. కెఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాల మైదానం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి కలెక్టరేట్ గేట్ ఎదుట భైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) రవీంద్రనాథ్‌కు మెమొరాండం అందజేశారు. కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 5177 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని,మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ బడులన్నింటినీ మన ఊరు- మనబడి పథకం కింద చేర్చి త్వరితగతిన అభివృద్ధి చేయాలని, కేజీబీవీ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని,సకాలంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించాలని టెండర్లు వేసి తగు పద్ధతిలో విద్యార్థులకు అవసరమైన నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,000 ఉపాధ్యాయ పోస్టులను చేయాలని, ఉన్నత విద్యారంగంలో ఖాళీగా ఉన్న 12వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని,పాలక ప్రభుత్వాల నిర్ణయాల వల్లనే నేడు తెలంగాణలో విద్యారంగం సంక్షోభంలో ఉందని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ,డిప్యూటీ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ కార్మికులు నియమించాలని అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించాలని, ప్రభుత్వ యూనివర్సిటీల్లో మౌలిక సదుపాయాలు ఆయా యూనివ ర్సిటీలకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ యూనివర్సిటీల్లో చదువుకునే విద్యార్థులకు నెలవారి ఫెలోషిప్లు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గార్లపాటి పవన్, జిల్లా ఉపాధ్యక్షులు భయ్యా అభిమన్యు, అభిమిత్ర, నాగకృష్ణ, కేశ సందీప్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తానం వంశీ, రామ్ చరణ్, పట్టణ నాయకురాలు భవ్య అనిల్, శ్రవణ్, శివమణి తదితరులు పాల్గొన్నారు. ప్రదర్శనలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.






# పినపాక బరిలో అలెం..!?

- విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలనే లక్ష్యంతో అడుగు
- హ్యూమన్ రైట్స్ వ్యవస్థ నెలకొల్పి సామాజిక కార్యక్రమాలు..
- ఏడాది కాలంగా జిల్లా కన్వీనర్‌గా పార్టీ ఎదుగుదలకు విశేష కృషి
- ఇదే వేదికపై అలెం వెంకటేశ్వర్లును అభ్యర్థిని ప్రకటించే అవకాశం..!
- హాజరుకానున్న ఆబాద్ పార్టీ రాష్ట్ర నాయకత్వం..

**ఆబాద్ పార్టీ నుంచి పోటీకి రంగం సిద్ధం**

రేపు మణగూరులో సుమారు వెయ్యి మందితో సభ..



2

# వనమాకే పట్టం..

- వనమా గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం
- పేదల పక్షపాతి సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి
- టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ
- అభివృద్ధికి అవకాశం ఇవ్వడం పట్ల హర్షం..

## బిఆర్ఎస్ కొత్తగూడెం అభ్యర్థిగా అధినేత కేసీఆర్ ప్రకటన

**శామ్, ఆగష్టు21(కెరటం ప్రతినిధి)**

మళ్లీ బీఆర్ఎస్ పార్టీ వనమాకే పట్టం కట్టిందని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా.. అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించే కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ కొత్తగూడెం అభ్యర్థిగా ప్రకటించారని, వనమా గెలుపునకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని, పేదల పక్షపాతి సీఎం కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని టిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండలం ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులను సోమవారం సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీనిలో భాగంగా కొత్తగూడెం అభ్యర్థిగా ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు అవకాశం కల్పించారు.



వనమా వెంకటేశ్వరరావును అభ్యర్థిగా ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుద్య పూర్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక మాటల కిరణంలో వెదజల్లిన వేళ ప్రపంచ నికర రాజకీయాల్లో కమ్యూనిజం, మార్క్సిజం, క్యాపిటలిజం పదాన్ని గతంలో విన్నామని, ప్రస్తుతం కెసిఆర్ విజం వింటున్నామన్నారు. సీఎం కేసీఆర్ విజం అంటే.. పండంటి ముసలవ్వలకు ఆసరా ఇచ్చి ఆత్మగౌరవం పెంచడమేనని, రైతుబంధుతో, రైతు భీమాతో రైతు కన్నీరు తుదవడమేనన్నారు. ఆడపడుచులకు ఆత్మగౌరవానికి ఆసరై నిలవడమన్నారు. సంక్షేమ హాస్టల్‌లో గతంలో చూస్తే పురుగుల అన్నం నీళ్ల చారు ఉండేవివని, కానీ నేడు అదే సంక్షేమ హాస్టల్లో ఒక్క లక్ష 25 వేల రూపాయలు ఖర్చుపెట్టి సన్న బియ్యంతో అన్ని వర్గాల బడి పిల్లలు భుజించడం కెసిఆర్ విజం అన్నారు. దళిత, గిరిజన వెనుకబడిన అన్ని వర్గాల ఆడపిల్లలు సైతం కేసీఆర్‌ను మేనమామగా భావించి.. కేసీఆర్ మేనమామ తమకు ఒక లక్ష 116 కట్నం ఇస్తుండని, అది తీసుకొని తాము ప్రశాంతంగా బతుకుతున్నామని తెలియజేయడమే కేసిఆర్ విజం అన్నారు. గతంలో క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అని చెప్పే ఖజానా ఉండేదని, సీఎం కెసిఆర్ పరిపాలన ముందు తెలంగాణ, కేసీఆర్ పరిపాలన తర్వాత తెలంగాణ ఏ విధంగా ఉంది గత పాలకుల బడ్జెట్ నేటి పాలకుల బడ్జెట్ అది కేసీఆర్ విజం అన్నారు. సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలిపారు.

---

# పినపాక బరిలో అలెం..!?

## ఆబాద్ పార్టీ నుంచి పోటీకి రంగం సిద్ధం



- విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలనే లక్ష్యంతో అడుగు
- హ్యూమన్ రైట్స్ వ్యవస్థ నెలకొల్పి సామాజిక కార్యక్రమాలు..
- ఏడాది కాలంగా జిల్లా కన్వీనర్‌గా పార్టీ ఎదుగుదలకు విశేష కృషి
- రేపు మణుగూరులో సుమారు వెయ్యి మందితో సభ..
- ఇదే వేదికపై అలెం వెంకటేశ్వర్లును అభ్యర్థిని ప్రకటించే అవకాశం..!
- హాజరుకానున్న ఆబాద్ పార్టీ రాష్ట్ర నాయకత్వం..

ఆబాద్ పార్టీ

**శామ్, ఆగష్టు21(కెరటం ప్రతినిధి)**

రానున్న ఎన్నికల్లో ఆబాద్ పార్టీ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీకి దిగి తన సత్తా చూపనున్నది. దీనిలో భాగంగా అభ్యర్థులను ఎంపిక చేసుకునే పనిలో నిమగ్నమైంది. సోమవారం బీఆర్ఎస్ పార్టీ 2024 ఎన్నికల కు సంబంధించి పోటీలో నిలిపే అభ్యర్థులను ప్రకటించగా, అదే బాటలో ఆబాద్ పార్టీ అభ్యర్థులను ప్రకటించన్నుది. ఈ నేపథ్యంలో మొట్టమొదటిగా పినపాక నియోజకవర్గం అభ్యర్థిని ప్రకటించను న్నట్టు సమాచారం. ఆ అభ్యర్థిని కూడా దాదాపు ఖరారు చేసినట్టు తెలుస్తోంది. ఆబాద్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా, హ్యూమన్ రైట్స్ ద్వారా ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసానిచ్చే మన్యం ముద్దుబిడ్డ అలెం వెంకటేశ్వర్లును పోటీలో నిలిపేందుకు సిద్ధమవుతున్నట్టు వినికిడి. అయితే అభ్యర్థిని కూడా రేపు మణుగూరులో దాదాపు వెయ్యి మందితో సభ ఏర్పాటు చేసి అభ్యర్థిని ప్రకటించన్నుట్టు సమాచారం.

**విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలనే లక్ష్యంతో..**

స్వాతంత్రం సాధించిన నాటి నుంచి ప్రజలను పరిపాలిస్తున్న పార్టీలు వారి స్వలాభం కోసమే పనిచేశాయి తప్ప ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి రంగాలపై ఎలాంటి ప్రగతి సాధించలేదన్న అంశాన్ని ప్రచార అస్త్రంగా ఆబాద్ పార్టీ ఈ సారి జరగనున్న ఎన్నికల్లో బరిలోకి దిగనున్నట్టు తెలుస్తోంది. ఆబాద్ పార్టీ అధికారంలోకి వస్తే.. ప్రజలకు కావాల్సిన విద్య, వైద్యం, ఉపాధి రంగాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చి మెరుగైన సమాజం నిర్మాణమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందన్న అంశాన్ని ప్రధాన అస్త్రంగా పోటీలో నిలువన్నుది. అంతేకాదు ఎంతో మంది యువత నిరుద్యోగులుగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు ప్రచారం చేయనున్నది.

**పినపాక బరిలో అలెం.. రేపు ప్రకటన...**



ఆబాద్ పార్టీ జిల్లా కన్వీనర్‌గా పార్టీ ఎదుగుదలకు కృషి చేసిన అలెం వెంకటేశ్వర్లును పినపాక బరిలో నిలిపేందుకు పార్టీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. మాజీ మావోయిస్టుగా, మన్యం బిడ్డగా ములుగు, మణుగూరు, పినపాక వంటి ప్రాంత ప్రజలకు అత్యంత సుపరిచితుడైన అలెం వెంకటేశ్వర్లును అభ్యర్థిగా ప్రకటించనున్నట్టు వినికిడి. పినపాక నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల సమగ్ర అవగాహన కలిగిన వ్యక్తిగా, పలు సేవా కార్యక్రమాలతో ప్రజల బాగోగులు తెలిసిన వ్యక్తిగా అలెం వెంకటేశ్వర్లుకు అవకాశం కల్పించినట్టు సమాచారం. రేపు మణుగూరులో దాదాపు వెయ్యి మందితో మొట్టమొదటి సభ ఏర్పాటు చేసి అభ్యర్థిని ప్రకటించడంతో పాటు పార్టీ విధివిధానాలను ఆబాద్ పార్టీ రాష్ట్ర నాయకత్వం వెల్లడించనున్నట్టు తెలుస్తోంది. అందుకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. పినపాక నియోజకవర్గ కేంద్రమైన మణుగూరులోని టిడిపి సెంటర్‌లో వెయ్యి మందితో సభ ఏర్పాటు చేసి పార్టీ లక్ష్యాలను, బరిలో నిలిచే అభ్యర్థిని ప్రకటించన్నారు. ఈ సభకు ఆబాద్ పార్టీ రాష్ట్ర నాయకత్వం హాజరుకానున్నారు. హోరాహోరాగా జరగనున్న ఈ ఎన్నికల్లో ఆబాద్ పార్టీ ఏ మేరకు ప్రజలకు చేరువ కానున్నదో వేచి చూడాలి..!!